తవ్వకాలపై ఉలకరు.. ఫిర్యాదులపై పలకరు..

అక్కడ ఒకేసారి దాదాపు 20 టిప్పర్లు మట్టి తరలిస్తున్నాయి. జేసీబీలు తవ్వకాలు సాగిస్తున్నాయి. గ్రామస్థులు వాటిని అడ్డుకుని సమాచారం ఇచ్చిన వెంటనే ఒక ఏఎస్ఐ, ఒక కానిస్టేబుల్ వచ్చారు. అంతే ఎక్కడివక్కడే మట్టిని డంప్ (అన్‌లోడు) చేసి తుర్రుమన్నాయి. పోలీసు సాక్షిగా తప్పించుకున్నాయి. వాటి మీద కేసులు లేవు.. జరిమానాలు లేవు. గతంలో పట్టుకుంటే కనీసం జరిమానాలు వేసేవారు. ఇప్పుడు అధికారుల కళ్లముందే మట్టిని రవాణా చేస్తున్నారు.

- ఇదీ విజవయాడ గ్రామీణ మండలం, జి.కొండూరు మండలం, గన్నవరం మండలంలో జరుగుతున్న మట్టి మాఫియా తంతు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఆపేవారు లేరా అంటూ గ్రామస్థులు వాపోతున్నారు

కళ్లెదుటే అక్రమం... అడ్డుకోలేని యంత్రాంగం

ఈనాడు, అమరావతి

కొత్తూరు తాడేపల్లికి చెందిన రైతు వేముల కొండ నాగరాజు తనకున్న 5 ఎకరాల్లో పోలవరం కాలువకు భూసేకరణకు పోగా మిగిలిన ఎకరంలో సేద్యం చేస్తున్నారు. దాని పక్కనే ఉన్న ఎస్సైన్‌మెంట్ భూముల్లో గత కొన్ని రోజులుగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. మనకెందుకులే అని మౌనంగా ఉన్నారు. గురువారం ఉదయం నుంచి తన పొలాన్ని ఆనుకుని 10 మీటర్ల వరకు తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో తన పొలానికి ఇబ్బందులు ఎదరవుతాయని ప్రశ్నించారు. దీంతో వారు దౌర్జన్యానికి దిగారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త మెండెం జమలయ్యకు వివరించి సాయం కోరారు. దీంతో గ్రామస్థులు కొంతమంది కలిసి అక్రమ తవ్వకాలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. డయల్ 100కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన వాహనంలో ఏఎస్ఐ స్వామి, మరో కానిస్టేబుల్ వచ్చారు. లారీలను నిలుపుదల చేసిన గ్రామస్థులను అక్రమ తవ్వకందారులు బెదిరించి లారీలను తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు రాకను గమనించి వారి ముందే మట్టిని ఎక్కడికక్కడ పోసి లారీలను తిప్పుకుని వెళ్లారు. ఆపాలని చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఏం చేసేది లేక తిరుగుముఖం పట్టారు.

కొత్తూరు తాడేపల్లి సమీపంలో పోలీసులు, గ్రామస్థులు అడ్డుకున్న లారీలు

హత్య చేస్తామంటున్నారు..!

కొత్తూరు తాడేపల్లిలో అక్రమ క్వారీలపై ఫిర్యాదు చేస్తున్న తనను హత్య చేస్తామని బెదిరిస్తున్నారని తెదేపా కార్యకర్త మెండెం జమలయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాను అధికారులకు ఫిర్యాదు చేస్తున్నానని తనపై దాడి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. అధికారులకే రక్షణ లేకుండా పోయిందని క్వారీల వరకు అధికారులెవరూ రావడం లేదని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. తనకు రక్షణ కల్పించాలని సీపీకి విజ్ఞాపనపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. తమ గ్రామాల రోడ్లు దారుణంగా ధ్వంసం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ అవినీతితో కళ్లకు గంతలు కట్టుకున్నారని ధ్వజమెత్తారు.

వారికి చెబితే వీరికి చెప్పమని..

గనుల శాఖ విజిలెన్స్ అధికారికి సమాచారం ఇస్తే.. రెవెన్యూ అధికారులకు ఇవ్వాలని.. రవెన్యూ అధికారులకు చెబితే గనుల శాఖకు చెప్పాలంటూ ముప్పుతిప్పలు పెట్టారని గ్రామస్థులు వాపోతున్నారు. విజయవాడ గ్రామీణం మండలం, జి.కొండూరు, గన్నవరం మండలాలలో విచ్చలవిడిగా తవ్వకాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అధికార పార్టీకి చెందిన పెద్దలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములుగా ఈ మట్టిని తరలిస్తున్న విషయాన్ని వెలుగులోకి తెచ్చిన విషయం విదితమే. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా దీనిపై అసలు తనిఖీలు ఉండడం లేదు. దీనిపై జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో విచారణ జరుగుతోంది. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించింది. విజయవాడ పోలీసు కమిషనర్‌కు చర్యలు తీసుకోవాలని సూచనలు చేసింది. కానీ ఎక్కడా తనిఖీ కేంద్రాలు లేవు. విజయవాడ, గన్నవరం, జి.కొండూరు మండలాల పరిధిలో ఇప్పటికీ అనధికారికంగా పది క్వారీలు నడుస్తున్నాయి. దాదాపు 200 ఎకరాల్లో మట్టి తవ్వకాలు చేస్తున్నారు. అంతా వైకాపా నేతలే కావడం విశేషం. ఎన్‌జీటీ బృందానికే ఆటంకాలు సృష్టించిన వారిపై కనీసం కేసులు నమోదు చేయలేదంటే రాజకీయ ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది.

'అంగన్‌వాడీల విలువ సీఎంకు ఏం తెలుసు?'

విజయవాడ(అలంకార్‌కూడలి), న్యూస్‌టుడే : తల్లిని, చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తికి అంగన్‌వాడీల విలువ తెలియదని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని అంగన్‌వాడీలు హెచ్చరించారు. విజయవాడ ధర్నాచౌక్‌లో అంగన్‌వాడీల నిరవధిక సమ్మె గురువారం కొనసాగింది. సీపీఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. వేతనాలు, గ్రాట్యూటీ పెంచాలని, నోటీసులు ఇవ్వడాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గౌరవ వేతనం ఇస్తున్నామనే నేపంతో.. అంగన్‌వాడీలకు ప్రభుత్వం తగిన వేతనం చెల్లించడం లేదని ఆరోపించారు. అండగా ఉండాల్సిన ప్రభుత్వమే.. కక్షసాధింపు చర్యలకు దిగుతోందని దుయ్యబట్టారు. శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలతో పాటు పోషకాహార లోపంతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి తీరు.. నమ్మించి మోసం చేసినట్టుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దయా రమాదేవి, బాలాజీ, సుప్రజ, వెంకటేశ్వరరావు, గజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలోనే సంక్రాంతి పండగ : అంగన్‌వాడీల వర్కర్స్, హెల్పర్స్ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె 31వ రోజుకు చేరిందని, రెండు మూడు పర్యాయాలు మంత్రులు, ప్రభుత్వ పెద్దలతో అంగన్‌వాడీల జేఏసీ చర్చలు జరిపిందని జేఏసీ నాయకురాలు వీ.ఆర్.జ్యోతి తెలిపారు. గురువారం అంగన్‌వాడీల శిబిరం వద్ద జేఏసీ సభ్యులు లలితమ్మ, సుబ్బరావమ్మ, బేబీరాణాలతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. ఎస్మా ప్రయోగించినా.. బెదరకుండా సమ్మె చేస్తున్నామని పేర్కొన్నారు. అంగన్‌వాడీలందరూ భయపడకుండా ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. కోటి సంతకాలతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం పంపనున్నామని వివరించారు. శిబిరంలోనే సంక్రాంతి పండగ నిర్వహించుకుంటామని వారు పేర్కొన్నారు. భోగి మంటల్లో ప్రభుత్వ నోటీసులు వేసి దహనం చేస్తామని చెప్పారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో పండగ తర్వాత సమ్మెను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

సమ్మె శిబిరంలో ఐకాస నాయకులు జ్యోతి, లలితమ్మ, సుబ్బరావమ్మ, బేబీరాణి తదితరులు

పంట కాల్వలకు నీరు విడుదల

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రకాశం బ్యారేజీ నుంచి ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని పలు పంట కాల్వలకు సాగు, తాగునీటి అవసరాల నిమిత్తం నీటిని విడుదల చేశారు. బందరు, కేఈబీ (దివిసీమ) కాల్వలకు 300 క్యూసెక్కుల చొప్పున, రైవస్ కాల్వకు 500 క్యూసెక్కులు విడుదల చేశారు.

ఉపాధి కల్పన పోర్టల్ ప్రారంభం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా ఉపాధి కల్పన శాఖ (ఆన్‌లైన్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి) వెబ్‌సైట్ పోర్టల్‌ను నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జేసీ పి.సంపత్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థల్లో ఉపాధి అవకాశాలు తెలుసుకుని, నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునేలా వెబ్‌సైట్‌ను రూపొందించినట్టు తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఖాళీగా ఉండే ఉద్యోగ వివరాలను ఇందులో పొందుపరుస్తారని పేర్కొన్నారు. నిరుద్యోగులు వారి విద్యార్హతను బట్టి తమకు కావాల్సిన ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడం సులభతరం అవుతుందని జేసీ వివరించారు. జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు మాట్లాడుతూ.. ఆధార్, ఫోన్ నంబరు ద్వారా వెబ్‌సైట్‌లో లాగిన్ అయి, విద్యార్హతల వివరాలను నమోదు చేయగానే చరవాణిలో సందేశం వస్తుందన్నారు. వెంటనే సదరు వివరాలు ఆయా జిల్లా స్థాయి అధికారికి చేరి, వారి ఆమోదంతో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నంబరు తెలుస్తాయన్నారు. ఎంప్లాయిమెంటు రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు అర్హతల నమోదు తదితర సేవలను వెబ్‌సైట్ employment.ap.gov.in పోర్టల్‌లో ద్వారా అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం/మోడల్ కేరీర్ కేంద్రాలు, చరవాణిల ద్వారా అభ్యర్థి తాను ఉన్న చోట నుంచే ఈ సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. లాగిన్ ద్వారా ఎంప్లాయిమెంట్ కార్డు డౌన్‌లోడు, రెన్యువల్ చేసుకోవచ్చని వివరించారు. లాగిన్‌లో పాత ఎంప్లాయిమెంటు కార్డు నంబరును సరి చూసుకుని, నూతన కార్డును పొందవచ్చన్నారు. వెబ్‌సైట్‌లో పది నుంచి ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఇంజినీరింగ్, ఎంబీఏ, ఇతర కోర్సులు పూర్తి చేసినప్పటికీ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా అందుబాటులో ఉద్యోగ వివరాలతో పాటు, పైన తెలిపిన సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ గైడెన్స్ ఉపాధి అధికారి వై. సత్యబ్రహ్మం, యంగ్ ప్రొఫెషన్ ఎస్.జయరాజు తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్ ప్రచార పత్రాలతో జేసీ సంపత్ కుమార్, విక్టర్‌బాబు తదితరులు

19న పెనుగంచిప్రోలుకు నారా భువనేశ్వరి రాక

పెనుగంచిప్రోలు న్యూస్‌టుడే: ఈ నెల 19న పెనుగంచిప్రోలుకు నారా భువనేశ్వరి రానున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు చింతల సీతారామయ్య తెలిపారు. ఇటీవల చంద్రబాబునాయుడు అరెస్టును తట్టుకోలేని పెనుగంచిప్రోలుకు చెందిన తెదేపా నాయకుడు ఆలవాల గోపయ్య మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చేందుకు భువనేశ్వరి వస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు గురువారం పెనుగంచిప్రోలు వచ్చి రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని తెదేపా నేత కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. ఇటీవల తిరువూరులో నిర్వహించిన రా కదిలిరా బహిరంగ సభ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో వేదిక, సభ నిర్వహణ కార్యక్రమాలు ఏర్పాట్లు చేసిన శివనాథ్‌ను మొగల్రాజపురంలోని కార్యాలయంలో గజమాలలతో సత్కరించారు. నగరంతో పాటు విజయవాడ పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన తెదేపా నాయకులు వచ్చి అభినందనలు తెలిపారు. ఉదయం నుంచి ఆ ప్రాంతం పార్టీ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలతో నిండిపోయింది.

కేశినేని శివనాథ్‌ను గజమాలతో సత్కరిస్తున్న తెదేపా నాయకులు

'జగన్ చేతిగానితనంతోనే రైతులకు నష్టం'

గొల్లపూడి, న్యూస్‌టుడే: జగన్ అరాచక పాలన నుంచి రాష్ట్రంలోని ప్రజలు, రైతులకు విముక్తి కావాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. రాయనపాడు గ్రామంలో ధాన్యం నిల్వలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జగన్ చేతగానితనంతో రైతులు భారీగా నష్టపోయారన్నారు. జులై నెలలో పట్టిసీమ పంపుల ద్వారా నీటిని వదిలి ఉంటే రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఆర్‌బీకేలు దళారీ కేంద్రాలుగా మారాయని, రైతుల బాధలు వినే మంత్రి, శాసనసభ్యుడు లేరన్నారు. ధాన్యానికి మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయకపోతే రైతు భరోసా కేంద్రాల వద్ద నిరసన తెలుపుతామన్నారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రాయనపాడులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ఆకర్షణీయమైన ఆదాయమని దగా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఫేస్‌బుక్‌లో పరిచయమైన గుర్తు తెలియని ఓ వ్యక్తి మాటలు నమ్మి.. వ్యాపారంలో పెట్టుబడులు పెట్టిన యువకుడు నిట్టనిలువునా మోసపోయాడు. ప్రసాదంపాడుకు చెందిన ఓ యువకుడు (28) ప్రైవేటు ఉద్యోగం చేస్తుంటారు. గత ఏడాది సెప్టెంబరులో గుర్తు తెలియని ఓ వ్యక్తి ఫేస్‌బుక్ రిక్వెస్ట్ పెట్టాడు. అతనితో ఛాటింగ్ అనంతరం ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో ఆకర్షణీయమైన ఆదాయం వస్తుందంటూ నమ్మించాడు. పెట్టుబడులు పెట్టమని చెప్పడంతో సదరు యువకుడు నమ్మి.. గత ఏడాది సెప్టెంబరు 10 నుంచి 15వ తేదీల మధ్య రూ.4లక్షలు వేర్వేరు బ్యాంకు ఖాతాలకు పంపించారు. ఆ తర్వాత నుంచి ఫేస్‌బుక్ ఫ్రెండ్ ఛాటింగ్ చేయకపోవటంతో మోసపోయినట్లు గుర్తించి, ఈ నెల 5న సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యేక హోదాపై వైకాపా మోసం

ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో వైకాపా ప్రభుత్వం వెనుకడుగు వేసి ప్రజలను నమ్మించి మోసం చేసిందని ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ ఆరోపించారు. ఎక్కువ మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.. తన కేసుల భయంతో వెనక్కి తగ్గారని ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ భావితరాల భవిష్యత్తు చాలా ముఖ్యమని, ప్రత్యేక హోదా వచ్చే వరకు ఉద్యమిస్తామని చెప్పారు. ఇకపై ఆందోళనలు తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నిరాహార దీక్షలు చేపడతామని చెప్పారు. రాష్ట్ర హక్కుల సాధనకు తమ ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమేనని ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఈ ఉద్యమానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకూ విశ్రమించేది లేదని పేర్కొన్నారు. సమితి నేతృత్వంలో కలిసి పని చేస్తామని వెల్లడించారు. అన్ని పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలో ప్రత్యేక హోదా అంశాన్ని చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు ఉద్యమం తరహాలో దిల్లీలో ఆంధ్రప్రదేశ్ కోసం జల్లికట్టు తరహాలో ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమితి జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ.. ప్రత్యేక హోదాపై అన్ని పార్టీలు తమ అభిప్రాయం వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ.. వైకాపాతో పాటు ఇతర పార్టీలన్నీ ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని నాయకులు వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సి.హెచ్.బాబూరావు, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రబాబు, సమితి సహాయ కార్యదర్శి తాటికొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శంకర్, బాబూరావు, సుబ్రహ్మణ్యం తదితరులు

బ్రాయిలర్ ధరలు

(కిలో కి రూ.లలో)

వెస్టాబ్: బ్రాయిలర్ ఫారం లివ్డింగ్ ధర -86 రిటైల్ ధర 108 చికెన్ విత్ స్కిన్ - 157, చికెన్ స్కిన్‌లెస్ - 178.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లివ్డింగ్ ధర - 95, 103, 114 చికెన్ విత్ స్కిన్ - 184 చికెన్ స్కిన్‌లెస్ - 194.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ఫ్లాట్ బ్రీ ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 555 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.54/-.

NOTICE OF LEGAL RIGHT OF TRADEMARK

The following trademark belongs to my client Kolluru Veera Venkata Satya Rakesh, S/o. Kolluru Veera Venkata Sathya Hanumantha Rao, D.No. 9-46-1, Avala Vari Veedhi, Nehru Bomma Center, One Town, Vijayawada (Urban), Krishna, Andhra Pradesh, Email Id: asteistrong@gmail.com

S.No.	Trademark	Name	Validity	Class	Trademark Type
1.		ASTEI STRONG CONCRETE NAILS	18.06.2032	6	WORD

It is informed to all the public my client is the properietor of ASTEI STRONG CONCRETE NAILS, and he registered the trademark under the above style on 18.06.2022 and its validity till 18.06.2032. My client is only having the right to produce the above class (6) of tools and sell the goods under the above name and style of the trademark. If any of the individual or firm or company etc., can used the above mentioned trademark which shows belongs to my client; my client will take appropriate legal action against them who are violate the Trademark Rules and Regulations and also they are liable to prosecute in both civil and criminal proceedings according to law.

REDDEM SATYANARAYANA REDDY, Advocate
Ramakrishnapuram, Vijayawada-520003. Mobile No. 9440427010
Vijayawada
Dt: 11.01.2024

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
"ఇ" ప్రాక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన NIT NO.26/ENG/2023-24

శ్రీ అమ్మవారి దేవస్థానము నందు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయమునకు శాశ్వత విద్యుతీకరణ మరియు ఎయిర్ కండీషనింగు పనులు చేయుటకు గాను మరియు రవాణా విభాగమున ఆపరేషను సర్వీసు నిర్వహించుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తికలవారు https://tender.apeprocurement.gov.in లో Endowments Department వర్క్స్ మరియు మార్కెటింగు నందు దర్శించవచ్చును. టెండరు డౌను లోడు తి.12-01-2024 ఉ॥ గం.11.00 ల నుండి తి.19-01-2024 ఉ॥ గం.11.00 ల వరకు. టెండరు దాఖలు చేయు చివర తేది.19-01-2024 మ॥ గం.12.00 ల వరకు. పూర్తి వివరములకు కార్యాలయము పనివేయు వేళలలో లేదా ఫోన్ నెం.0866-2423800 ద్వారా సంప్రదించగలరు.

అల్లిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https://kanakadurgamma.org నందు చూడగలరు.
కర్నాటి రాంబాబు, చైర్మన్, ధర్మకర్తల మండలి — సం/- కే.ఎస్. రామరావు, డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

31 వరకు దూరవిద్య తక్షణ ప్రవేశాలు

మాచవరం : ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంతీయ అధ్యయన కేంద్రంలో 2023-24 విద్యా సంవత్సరంలో డిగ్రీ, పీజీ స్పాట్ ప్రవేశాలు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ డైరెక్టర్ ఎం. అజంతకుమార్ తెలిపారు. డిగ్రీలో ప్రవేశానికి ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, ఓపెన్ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. పీజీలో ప్రవేశానికి మూడేళ్ల డిగ్రీ పాసై ఉండాలన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఏపీ ఆన్‌లైన్‌లో ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 0866-2434868, 73829 29642 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

బాలికతో అసభ్య ప్రవర్తన.. అయిదేళ్ల కఠిన కారాగారవాసం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే ఓ బాలిక (10) పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పసుపులేటి రాము (50)పై పెట్టిన కేసులో నేరం రుజువు కావటంతో 5 సంవత్సరాల కఠిన కారాగారవాసం, జరిమానా విధిస్తూ విజయవాడ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ ఎస్.రజని గురువారం తీర్పు చెప్పారు. నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండే బాలిక.. 5వ తరగతి చదువుతోంది. పాఠశాల నుంచి ఇంటికి వచ్చే దారిలో పసుపులేటి రాము.. బాలికను ఆపి, డబ్బులిస్తానని మభ్యపెట్టాడు. ఇంట్లోకి తీసుకువెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. చిన్నారి భయపడి అక్కడి నుంచి ఇంటికి వచ్చి తల్లికి చెప్పింది. మళ్లీ నాలుగు రోజుల తర్వాత 2022, నవంబరు 18న ఇదే విధంగా ఇంట్లోకి పిలిచి అసభ్యంగా ప్రవర్తించడంతో బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోక్సో యాక్ట్ కింద దిశ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రేవతి.. నిందితుడిని అరెస్టు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఏడుగురు సాక్షులను విచారించడంతో రాముపై నేరం రుజువైంది. అతడికి 5 సంవత్సరాల జైలు, రూ.25వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. సదరు జరిమానా నుంచి బాలికకు రూ.20 వేలు, మరో రూ.50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీస్ అథారిటీని న్యాయమూర్తి ఆదేశించారు.

కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 27, బికెసి సి27, బాంద్రాకుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051. శాఖా కార్యాలయం: # 29-4-19, కోదండరామిరెడ్డి స్ట్రీట్, రెహ్మాన్ పార్క్ వాటర్ ట్యాంక్ ఎదురుగ, గవర్నర్‌పేట, విజయవాడ-520002.

అనుబంధం-IV-A [రూల్ 8(6) నిబంధనలను చూడండి]

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కమ్ అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారెంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/ కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్)కు తనఖా పెట్టబడిన/ హామీచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిర ఆస్తి/ ఆస్తులు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన 08.01.2024 నాటికి రూ.9,77,19,904.38పై. (తొమ్మిది కోట్ల డెబ్బైఏడు లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల నాలుగు రూపాయల తొంభైఎనిమిది పైసలు మాత్రమే) సొమ్మును మరియు దానిమీద కాంట్రాక్టుపరమైన రేటు చొప్పున వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలను 1. శ్రీ కణజం నాగశివకుమార్, డోర్ నెం.40-15/1-7, బృందావన్ కాలనీ, లబ్బీపేట, వెంకటేశ్వరపురం, విజయవాడ-520010 (రుణగ్రహీత), 2. శ్రీమతి కణజం వెంకటేశ్వరి, డోర్ నెం.40-15/1-7, బృందావన్ కాలనీ, లబ్బీపేట, వెంకటేశ్వరపురం, విజయవాడ-520010 (సహ-రుణగ్రహీత) నుండి రాబట్టుటనేందుకు 31.01.2024న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ ఆది అలానే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. స్థిర ఆస్తి/ఆస్తుల సంక్షిప్త వివరము, తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లు మరియు విక్రయ నియమనిబంధనలు దిగువనివ్వబడినవి:

రుణ ఖాతా నెం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత(ల)/ గ్యారెంటర్(ల) పేరు	డిమాండు నోటీసు సొమ్ము మరియు తేది	రిజర్వు ధర (ఆర్‌పీ)	ధరావతు (ఆర్‌పీలో 10%) మరియు చివరి తేది	తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం	మొత్తం బకాయి	తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లు
LAP 17781188, LAP 17